# బస్‌పాస్‌లకు యూసర్ ఐడి, పాస్వర్డ్ పొందాలి

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:**
విద్యార్థులకు సంబంధించిన బస్సు పాసులు పొందేందుకు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం యూజర్ ఐడీ, పాస్వర్డులు పొందాలని నారాయణఖేడ్ ఆర్టిసి డిపో మేనేజర్ మల్లేశయ్య సూచించారు. శుక్రవారం మల్లేశయ్య విలేఖరులతో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ఆరంభం అయినందున విద్యార్థులు బస్సు పాసులు అందుకునేందుకు వెబ్‌సైట్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని, చరవాణి నంబర్లను విధిగా నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. బస్సు పాసు ధరఖాస్తులను పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల అప్రూవల్ చేయాలన్నారు. అప్రూవల్ అనంతరం విద్యార్థుల చరవాణికి ఎస్ఎంఎస్ మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ లేదా ఫారాన్ని స్థానిక బస్టాండ్‌లో బస్‌పాస్ కౌంటర్‌లో చూపించి బస్సు పాసులను పొందాలన్నారు. విద్యార్థులు బస్ పాసులతో పాటు ఆదార్ కార్డులను కండక్టర్‌కు చూయించి బస్సులో ఉచితంగా ప్రయాణించాలన్నారు. పూర్తి వివరాలకు 9959223170 లేదా 7382800834 లేదా 9676667703లను సంప్రదించాలన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఎసిబి వలలో గిర్ధవార్ దుర్గయ్య

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:**
రైతు నుంచి అక్రమంగా డబ్బులు తీసుకుంటూ రెవెన్యూ ఆర్ఐ దుర్గయ్య శుక్రవారం ఏసిబి వలలో చిక్కుకున్నారు. మండలంలోని గణేష్‌పూర్ గ్రామానికి చెందిన మల్లప్పపాటిల్ నీమ్జ్ భూబాధితుడు. మల్లప్ప పాటిల్ నుంచి ఆర్ఐ దుర్గయ్య 70వేల రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు పట్టుకుని కేసు నమోదు చేశారు.



ఏసిబికి చిక్కిన గిర్దవార్ దుర్గయ్య



మంత్రి దామోదర్ రాజ నర్సింహాకు సమస్యలపై వినతి పత్రం అందచేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

## సమస్యల పరిష్కారానికి సహకరించండి

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సహకారం అందించాలని కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహాకు వనతి పత్రం అందచేశారు. డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలోని 5 గుడ్ల పోచమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థలో ఉందని తెల్లాపూర్‌కు వచ్చిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకారిస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహా సానుకూలంగా స్పందించినట్లు పుష్పనగేష్ వివరించారు.

## కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ఘన సన్మానం



కలెక్టర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**మెదక్ మున్సిపాలిటీ, జూన్21 ప్రభాతవార్త:** మెదక్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలల గురించి బడి బాట పాటను రాసినందుకు, ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, ఉపాధ్యాయులను ప్రోత్సహించినందుకుగాను ఘనంగా జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజగోపాల్, సంగయ్య, శ్రీనివాస్, పద్మారావు, వెంకట్రామి రెడ్డి, చల్లా లక్ష్మణ్, కృష్ణ, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటలతోనే పిల్లలకు విద్యను బోధించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**కొండపాక, జూన్ 21, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా ఆటపాటలతో విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. శుక్రవారం దుద్దెడలో శంభు దేవాలయం పంక్షన్ హాలులో అంగన్‌వాడి టీచర్లకు ఫ్రీ స్కూల్ విధానంపై నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల ముగింపు మూడవ రోజు కార్యక్రమంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలు ఆహారం తీసుకొనే విధానంపై శ్రద్ద వహించలన్నారు. నిబంధనల ప్రకారం ఎత్తుకు తగిన బరువు ఉండేల చూసుకోవాలని తెలిపారు. రాబోయే రోజులల్లో అంగన్‌వాడి కేంద్రాలను అకస్మికంగా తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1150 మంది అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఒ శారధ, అంగన్‌వాడి సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు బాధ్యతను తెలుసుకుని విధులు నిర్వహించాలి: సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



మాట్లాడుతున్న సీపీ డా॥అనురాధ

ప్రతి పోలీసు స్టేషన్‌లో రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైనా సేవలు అందించాలని సీపీ డా॥ అనురాధ ఆదేశించారు. సీపీ కార్యాలయంలో శుక్రవారం రిసెప్షన్ వర్టికల్ సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అమె పాల్గొని మాట్లాడారు. రిసెప్షన్ వర్టికల్ సిబ్బంది ప్రజల ఫిర్యాదుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి చట్టపరంగా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారం అవుతుందన్న భరోసా కల్పించి వీలైనంత త్వరగా న్యాయం చేయాలని అదేశించారు. ఫిర్యాదుదారుల గౌరవానికి భంగం కలిగించొద్దన్నారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహించడం సరికాదన్నారు. క్రమశిక్షణ, సమయపాలన వృత్తిపట్ల నిబద్ధత విధేయత కలిగి ఉండాలన్నారు. నిజాయితీగా పనిచేసి ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఉత్తమ అధికారులకు, సిబ్బందిక పనితీరును బట్టి ప్రతి నెల రివార్డులు అందజేస్తామన్నారు. పోలీసు ఉద్యోగం అంటే అధికారం అని కాకుండా బాధ్యతని తెలుసుకొని విధులు నిర్వహించాల న్నారు. పోలీసు కమిషనరేట్ ఇమేజ్ పెంచే బాధ్యత రిసెప్షనిస్టులపై అధారపడి ఉంటుందన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే పేదవారికి మహిళలకు, వృద్దుల సమస్యలను మానవీయ కోణంలో విని వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు కిరణ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**తొగుట, జూన్ 21, ప్రభాతవార్త :**
దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభా కర్‌రెడ్డి ఈనెల 22న మండలంలో పర్యటించనున్నారని మండల బిఅర్ ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. ఉదయం 11 గంటలకు తొగుట ఎంపిడిఓ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని తెలిపారు. అనంతర ఘనపూర్‌లో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్, ఎల్లారెడ్డి పేటలో ముదిరాజ్ సంఘం కమూ ్య నిటీ భవనం, జప్తిలింగా రెడ్డిపల్లిలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభి స్తారని తెలిపారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, బిఅర్‌ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన సాగిస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో 8 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మెదక్ బజెపి ఎంపి రఘునందన్‌రావు, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలిత సోమిరెడ్డితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రారంభోత్సవం చేశారు. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జండాను, మహానాయుల విగ్రహాలను మంత్రి ఆవిష్కరించారు. రూ.2 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన గద్దర్ మల్లీర్పస్ ఆడిటోరియం నిర్మాణ పనులకు మంత్రి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే అని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమే అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. ఈదుల నాగులపల్లి, న్యూఎంఐజీ కాలనీ మధ్య కనెక్టివిటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరలో చేపడతామన్నారు. తెల్లాపూర్ మున్సిపాలిటీలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణాన్ని పక్షంరోజుల్లో ప్రారంభిస్తామని హామి చేశారు. మెదక్



మున్సిపల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దామోదర్ రాజనర్సింహా

ఎంపి రఘునందన్‌రావు మాట్లాడుతూ తెలంగాణపురం శాసనం ద్వారా తెల్లాపూర్‌కు ఎంతో చారిత్రాత్మక నేపద్యం ఉందని, అందుకు తెలంగాణపురం పేరును పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలని సూచించారు. తెల్లాపూర్ అండర్ పాస్ రైల్వే వంతెనని పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, ఆర్‌డిఓ వసంతకుమారి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పటాన్‌చెరు నియోజకర్గ కాంగ్రెస్ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నీలం మధు ముదిరాజ్, బిజెపి జిల్లా అధ్యక్షురాఉ గోదావరి అంజిరెడ్డి, తెల్లాపూర్, అమీన్‌పూర్ మున్సిపల్ కమీషనర్లు సంగారెడ్డి, జ్యోతిరెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 21 ప్రభాతవార్త:**
ప్రతి నిత్యం మన దైనందిక జీవితంలో యోగా చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు దూరమవుతాయని, యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యువజన, క్రీడల శాఖ, శ్రీవశిష్ట యోగా కేంద్రం సంయుక్తంగా మెదక్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకుంటామని, ఇందులో భాగంగా మన జిల్లాలో స్టేడియం నందు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని చెప్పారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు, ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగుతాయని, వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని తెలిపారు.

యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుష్యుల్లో ఉన్నటువంటి ఒత్తిడిని తగ్గించి వారిని నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకురావ దానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం యోగా గురువు రవి నాయక్ ద్వారా యోగాలో ఉన్న అన్ని అంశాలను సాధన చేశారు. యోగా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ



యోగాసనాలు వేస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

అధికారి నాగరాజు, యోగా గురువులు రవి, దామోదర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ చంద్రగౌడ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు ఆనందం, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ కిరణ్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ క్రీడాకారులు, సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ ఉద్యోగులు, ఆయుష్ బృందం వివిధ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### పేదలందరికీ డబుల్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ....

## తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**రామాయంపేట, జూన్ 21, ప్రభాతవార్త :** పట్టణంలో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ (కేసీఆర్ కాలనీ) ఇండ్లలో ఖాళీగా ఉన్న వాటిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా ప్రజలు ఆందోళన చేపట్టారు. ఇళ్లు లేని పేదలు డబుల్ బెడ్ రూములు రాలేదని బుధవారం నుండి ఆందోళన బాటపట్టారు. డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లలోకి తాళాలు పగలగొట్టి చొరబడ్డారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్, పోలీసులు వారికి నచ్చజెప్పి తాత్కాలికంగా ఆందోళన విరమింప చేశారు. తాజాగా శుక్రవారం ఉదయం మళ్లీ పేదలు రోడెక్కారు. వీరికి బిజెపి అండగా నిలిచింది. ముందు ఇళ్లు లేని పేదలు ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించి బైఠాయించారు. ఇంతటితో ఆగకుండా బస్టాండ్‌కు సమీపంలో బైఠాయించడంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడ్డాయి. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నచ్చచెప్పే ప్రయత్నాలు చేశారు. ఆర్థికంగా చితికిపోయామని, ఎన్నో సంవత్సరాలుగా రామాయంపేటలోని ఉంటున్నామని, అద్దెలు చెల్లించలేకపోతున్నామని, వెంటనే ఖాళీగా



మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించిన ఇల్లు లేని పేదలు

ఉన్న 56 ఇండ్లను కేటాయించాలని మొరపెట్టుకున్నారు. గత ప్రభుత్వం, నాయకులు అన్యాయం చేసి, ఇల్లు ఉన్నవారికి ఇచ్చారని జిల్లా కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలని వారు నినాదాలు చేశారు. వాహనాలు ట్రాఫిక్ నిలిచిపోవడంతో సీఐ వెంకటరాజాగౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు వారిని బలవంతంగా రోడ్డుపై నుండి లేపడం జరిగింది. సీఐ వారిని సముదాయించి పంపించడం జరిగింది.

# గ్రామాల్లో బెల్టు జోరు...

### వైన్స్‌షాపుల్లో నో స్టాక్...బెల్టుషాపుల్లో ఫుల్ స్టాక్
### 24/7 బెల్టుషాపుల్లో జోరుగ మద్యం
### మద్యం దుకాణాల సిండికేట్ దందా
### పట్టించుకోని అధికారులు

**చేర్యాల, జూన్ 21, ప్రభాతవార్త :**
వైన్‌షాపుల్లో బీర్లకు కృత్రిమ కొరత సృష్టించి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. కేఫ్‌లైట్, కేఎఫ్ స్ట్రాంగ్ తదితర బ్రాండ్‌లకు చెందిన బీర్లు వైన్‌షాపుల్లో నో అంటూ బెల్టు దుకాణాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. వైన్ షాపుల యజమానులు బెల్టు దుకాణదారులతో కుమ్మకై మద్యం ప్రియులకు కుచ్చుటోపి పెడుతున్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో బెల్ట్ షాపుల దందా మూడు క్వార్టర్లు ఆరుబీర్లుగా యధేచ్చగా తమ వ్యాపారాలను సాగిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. వైన్స్ దుకాణాల యజమానులు బెల్టు దుకాణాల నిర్వాహకులతో కుమ్మకై సామాన్య ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. మొన్నటి వేసవికాలంలో వైన్ షాపుల్లో దొరకని బీర్లు బెల్టు షాపుల్లో దొరకడంతో అటు వైన్‌షాపుల యజమానులపై ఇటు ఎక్సైజ్ అధికారులపై మద్యంప్రియులు మండిపడ్డారు. వైన్‌షాపుల్లో లైట్ బీరు రూ. 150, స్ట్రాంగ్ బీరు రూ. 160 ఉండగా, బెల్టు షాపుల నిర్వాహకులు కేఎఫ్ లైట్ రూ.200, స్ట్రాంగ్ బీరు రూ.210 ఇప్పటికి విక్రయిస్తున్నారని ఆయా గ్రామాల్లో కొంత మంది మందు ప్రియులు ఆరోపిస్తున్నారు. వైన్‌షాపులకు మద్యానికి సంబంధించిన వాహనాల లోడ్‌రాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమాచారంఅందించి మద్యం అమ్ముకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ఎక్సైజ్, వైన్‌షాప్, బెల్టు దుకాణాదారులు కుమ్మకై మద్యంప్రియులను నిలువుదోపిడీ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసుకున్న బెల్టు దుకాణాలు రాత్రి పగలు లేకుండా 24/7 ఆసుపత్రుల్లాగా బెల్టు దుకాణాలు తెరిచి ఉంచుతున్నారని అక్కడ ప్రజలు



తెలుపుతున్నారు. తాగటానికి మంచినీరు దొరుకుతుందో లేదోకాని మద్యం మాత్రం ఏరులై పారుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులే వారికి కొమ్ముకాయడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగుతుందని పలువురు చెప్పుకుంటున్నారు. పలు గ్రామాల్లో కిరాణ షాపు ముసుగులో మద్యం సీసాలు అమ్ముతూ సిట్టింగ్ లైసెన్స్ బారుల వలె దందాను సాగిస్తున్నారు. మద్యం అమ్మకానికి రాత్రి పగలు తేడా లేకుండా పోయేసరికి మద్యం ప్రియులు జేబులు ఖాళీచేసుకుని ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారు. ముఖ్యంగా యువత మద్యానికి బానిసలుగా మారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. గ్రామాల్లో ఇంత విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయంటే అధికారులకు తీరు ఎలా ఉందో చెప్పకనే చెప్పచ్చు. కొన్నిచోట్ల వైన్సులు సిండికేటుగా ఏర్పడి బెల్ట్‌షాపులకు అధిక ధరలకు విక్రయిస్తూ వారిని కూడా అధిక ధరలకు విక్రయించుకోవాలని ప్రోత్సహిస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం చేర్యాల మండలం చిట్యాల గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాల్లో మద్యం అమ్ముతు తమ కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని మహిళలు ఆందోళనకు దిగిన విషయం విదితమే. చేర్యాల మండలంతో పాటు కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల్లో బెల్టు దుకాణాల్లో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజలు ప్రశ్నిస్తే తప్పా అధికారులు మాత్రం ప్రత్యేకంగా బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడ లేవని పలువురు చొప్పుకుంటున్నారు. ఇలానే గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగితే మహిళలు ఎదురు తిరగబడే పరిస్థితి ఏర్పడటమే గాక,ప్రభుత్వంపై కూడా చెడు అభిప్రాయం ఏర్పడే పరిస్థితి వస్తుందని పలువురు చెప్పుకుంటున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

### నీట్ పరీక్ష పరీక్షా పత్రం లీకేజీపై

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

### -ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 21 ప్రభాతవార్త:**
నీట్ పరీక్షా కేంద్రం లీకేజీపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏఐసీసీ పిలుపు మేరకు నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు చిలుముల మదన్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకర్గ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా డీసీసీ అధ్య క్షులు ఆంజనేయులు, చిలుముల సుహాసినిరెడ్డి, మెదక్ నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ దేశ శ్యాప్తంగా నీట్ పరీక్షా కేంద్రం లీకేజీపై ప్రధాన మంత్రి మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల పక్షాన కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మతాల పేరుతో బీజేపీ పార్టీ రాజకీయాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, ఉప్పల రాజేష్, న్యాయవాది జీవన్‌రావు, బొజ్జ పవన్, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పబ్బతి ప్రభాకర్‌రెడ్డి, గోవింద్‌నాయక్, ఎంపీపీ ప్రశాంత్‌రెడ్డి, నిజాంపేట ఎంపీపీ సిద్ధిరాములు, ఆవుల గోపాల్‌రెడ్డి, చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాప సత్యనారాయణ, మాజీ సర్పంచి రాజరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మనోజ్, హవేళిఘనపూర్ మండల నాయకులు పరశురాంగౌడ్, లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్‌రెడ్డి,సర్దన బాలకిషన్, మెదక్ పట్టణ కౌన్సిలర్లు దొంతి లక్ష్మీ, ముత్యంగౌడ్, మేడి కళ్యాణి మధుసూదన్, షమీ, దాయర లింగం, హరిత, ఎస్‌డీ జ్యోతి కృష్ణ, లక్ష్మీనారాయణగౌడ్, బొద్దుల రుక్మిణి కృష్ణ, రామాయంపేట మండల నాయకులు సుప్రభాత్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు రమేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, దామ యాదగిరి, నిజాంపేట మండల నాయకులు వెంకట్, నజీర్, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్‌చౌదరి, మం దుగుల గంగాధర్, పద్మారావు, శ్రీకాంత్, లల్లూ, బన్నీ, నాగరాజు, భరత్‌గౌడ్, దేవుల, అమీర్, అహ్మద్, మజాంబిల్, సూఫి, ప్రేమ్‌లతో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ఆఫ్‌లైన్‌లోనే ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

### -పిఆర్‌టియుఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి



మాట్లాడుతున్న మల్లారెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 21 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల బదిలీలు ఆఫ్‌లైన్‌లోనే చేపట్టాలని పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్.మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని ఆయన మాట్లాడుతూ ఇటీవల మల్టీజోన్-1లో వెబ్ ఆప్షన్స్ ద్వారా చేపట్టిన పదోన్నతుల్లో అనేక సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తాయని, దాన్ని దృష్టిలో ఉంచుకొని రేపటి నుండి ప్రారంభమయ్యే ఎస్జీటీ క్యాడర్ ఉపాధ్యాయుల బదిలీలను ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహిస్తే ఉపాధ్యాయులకు చాలా మేలు జరిగే అవకాశం ఉందన్నారు. వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ఆప్షన్స్ ఇవ్వడం అనేది ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందని, సీనియారిటీ లీస్టులో 1000వ నెంబర్ ఉన్న ఉపాధ్యాయులు 1000 ఆప్షన్స్ ఇవ్వడం వల్ల గందరగోళానికి గురయ్యే ఆస్కారం ఉందని, కావున బదిలీలను ఆఫ్‌లైన్‌లో నిర్వహించి న్యాయం చేయాలని ఆయన విద్యాశాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు త్యార్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో, జూన్21 ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ పిలుపుమేరకు శుక్రవారం మెదక్ స్టేడియంలో ఆ పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు కాశీనాథ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా గురువు ఆకుల రవిని, దేవేందర్‌రెడ్డి, కరుణాకర్ యోగా గురువులను గడ్డం కాశీనాథ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్క తాటిపైకి తీసుకువచ్చి యోగా వల్ల కలిగే ప్రయోనాలు, ప్రపంచ శాంతికి యోగా ఎలా దోహదపడుతుందో వాటి పరిణామాలు శాంతికి నిలయంగా మారుతాయని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మొదలు పెట్టినటువంటి ఈ యోగా కార్యక్రమం ఇప్పుడు ప్రపంచ నలుమూలలకు కొన్ని కోట్లాది మంది యోగా చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్‌గౌడ్, శబరిమాత శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, గోవిందరాజ్, మల్లారెడ్డి, కల్కి అశోక్, ఉపాధ్యాయులు, బాలు, వేణుగోపాల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.



యోగాగురువులను సన్మానిస్తున్న కాశీనాథ్

## డివిజన్‌లో మౌలిక సదుపాయాలకు పెద్దపీట : కార్పొరేటర్



నానక్‌రాంగూడలో పర్యటిస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

**గచ్చిబౌలి, జూన్ 21 ప్రభాతవార్త**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ప్రతి బస్తీ, కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తున్నామని డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలో చేపడుతున్న బస్తీబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని నానక్‌రాంగూడలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నానక్‌రాంగూడ గ్రామంలో పాదయాత్ర నిర్వహించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి పనులను సమీక్షించారు. భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులు పూర్తయిన ప్రాంతాల్లో రహదారులు నిర్మించాలని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బస్తీలో చెత్త పేరుకుపోకుండా ఏప్పటికప్పుడు శానిటేషన్ పనులు చేపట్టాలని శానిటేషన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల కాలంలోనే గచ్చిబౌలి డివడిజన్ పరిధిలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, పలు విభాగాల అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## యోగాను ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలి



సుధాకర్‌రావును సత్కరిస్తున్న ప్రతినిధులు

**హైదరాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** ఆరోగ్యకర సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా మార్చుకో వాలని లయన్స్ క్లబ్ ఆఫ్ అపూర్వ అధ్యక్షుడు వై.సుధాకర్‌రావు కోరారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత బ్రాహ్మణ వికాస్ పరిషత్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆపూర్వ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదర్శ ఆధ్వర్యంలో శుక్రవారం బోడుప్పల్‌లోని బ్రాహ్మణ భవన్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యోగా ద్వారా మనిషి జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందని, చిన్న తనం నుంచి ప్రతి ఒక్కరూ యోగాపై అవగాహన పెంపోందించుకుని సాధన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ క్లబ్ అధ్యక్షురాలు రేఖాజుహుల్‌కర్, ఆదర్శ క్లబ్ అధ్యక్షుడు పాపారావు, బ్రాహ్మణ వికాస్ పరిషత్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావును వారు ఘనంగా సత్కరించారు.

## నీట్‌పరీక్ష రద్దుచేసి సిట్టింగ్ జడ్జితో విచారణ చేయాలి

### -బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ




సమావేశంలో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ తదితరులు

**హైదరాబాద్,జూన్ 21,ప్రభాతవార్త:**

నీట్‌పరీక్షను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ అన్నారు. ఈమేరకు శుక్రవారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలోని వైద్యవిద్యకు ప్రత్యేక గుర్తింపు ఉందని కానీ ఇలాంటి పరిస్థితుల వల్ల ఆ ప్రతిష్ట దెబ్బతింటుందని దాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రధాని నరేంద్రమోదీపై ఉందన్నారు. గల్లినుంచి ఢిల్లీవరకు నీట్‌పై అనేక ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ ప్రధాని, కేంద్ర మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రధాన వెంటనే స్పందించి నీట్ పరీక్షను రద్దు చేసి పరీక్ష నిర్వాహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పగించాలని లేకుంటే ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని రామకృష్ణ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచించారు. హిమాయత్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో ఆయన 14 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా తమకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యేకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి, డిప్యూటి ఎమ్మార్వో రఘువిష్ణు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పోక్సో కేసులో యువకుడికి శిక్ష

**ఎల్.బి.నగర్, జూన్ 21 ప్రభాతవార్త:** మైనర్ బాలికను వివాహం చేసుకున్న కేసులో యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రత్యేక ప్రాసిక్యూటర్ సునీత తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్ నగర్ కు చెందిన లక్ష్మణ్ (20) ఇంటర్ చదువుతున్న బాలికతో పరిచయం పెంచుకున్నాడు. చాలా రోజుల తర్వాత మైనర్ బాలిక వద్ద లక్ష్మణ్ రూ.20వేలు తన అవసరం కోసం తీసుకున్నాడు. అనంతరం ఆ బాలికను తన ద్విచక్ర వాహనంపై యాదగిరిగుట్టకు తీసుకువెళ్లి అక్కడ రెండు రోజులు ఓ గదిలో ఉన్నారు. అనంతరం శ్రీశైలం వెళ్లి అక్కడ దేవాలయంలో పెళ్లి చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న మైనర్ బాలిక తల్లిదండ్రులు సరూర్ నగర్ పోలీసులకు వివాహానికి సంబంధించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేసి సాక్షులను విచారించారు. ఈ కేసు విషయంలో విచారణ చేపట్టి పోక్స్ కోర్టు న్యాయమూర్తి ఎం.కే. పద్మావతి నిందితుడికి 10 సంవత్సరాల శిక్ష, రూ.10వేల జరిమానా, రూ.2లక్షల నష్టపరిహారం విధించినట్లు తెలిపారు.



మహేంద్రహిల్స్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగాడేలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



బోయిన్‌పల్లి ప్లేగ్రౌండ్‌లో యోగా చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ డివిజన్ బచ్‌పన్ స్కూల్‌లో యోగా నిర్వహిస్తున్న పాఠశాల చైర్మెన్ టి.కోటిరెడ్డి, విద్యార్థులు




క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించిన యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న టీ సీ ఈ ఐ అధ్యక్షుడు ఆళ్ల బలరాంబాబు.



మయూరిమార్గ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికోటి గార్డెన్ లో యోగా ఉత్సవాల్లో పాల్గొన్న సీనియర్ సిటిజన్లు.



మెల్కోటి పార్కులో జరిగిన యోగా పాల్గొన్న బిజెపి నాయకులు



యోగా చేస్తున్న డాక్టర్లు, నర్సులు, సిబ్బంది



యోగ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శ్రావణ్‌కుమార్, యోగా టీచర్ శ్రీనివాస్ తదితరులు



కాటేదాన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



యోగా డే వేడుకల్లో పాల్గొన్న రావుల శేషగిరి



యోగా వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ హమలత సురేష్‌రెడ్డి



యోగా వేడుకల్లో పాల్గొన్న స్వామి బోధామయానంద, మల్కా కొమురయ్య



బిఆర్‌నగర్ నీలిమ ఆసుపత్రి వద్ద ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా యోగాచేస్తున్న డాక్టర్లు.



కోకాపేట్‌లో యోగాడే ఉత్సవాలలో పాల్గొన్న వయోజనుల దృశ్యం

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ..**

**కంటోన్మెంట్,జూన్ 21 ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మానవ సేవామితి ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ మహేంద్రహిల్స్‌లోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన యోగా వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వినోలా, వైస్ ప్రిన్సిపాల్ భారతి, ఫిజికల్ డైరెక్టర్, రూత్ మణి, మానవ సేవా సమితి ప్రతినిధులు డాక్టర్ బిబి.రెడ్డి, కుటుంబ రావ్, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

**న్యూ బోయిన్‌పల్లిలో..**

యోగాతో శారీరక, మానసిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకొని శుక్రవారం 1వ వార్డులోని న్యూ బోయిన్‌పల్లి సంచార పురి కాలనీ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన యోగా వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగాను ప్రతి ఒక్కరు సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాధాకృష్ణ, కనక ప్రసాద్, రాధిక, జ్యోతి, నరేందర్ రెడ్డి, ప్రభుకుమార్ గౌడ్, నసాయిబాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**వెంకటేశ్వరనగర్‌లో..**

**కుత్బుల్లాపూర్, జూన్21 ప్రభాతవార్త :** ప్రతిఒక్కరూ వయస్సుతో నిమిత్తం లేకుండా యోగా చేస్తే యోగమని, చేయక పోతే రోగమని బచ్‌పన్ ఒలిపియాడ్ పాఠశాల చైర్మెన్ టి.వి. ఆర్. కోటిరెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వరనగర్‌లోని బచ్‌పన్ ఒలింపియాడ్ పాఠశాలలో యోగా గురువు వెంకటేశ్వరరావుతో కలిసి విద్యార్థులతో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ యోగాపై పూర్తిఅవగాహణ కలిగి వుండాల్సిన అవశ్యకత వుందన్నారు.

**టీసీఈఐ ఆధ్వర్యంలో**

**బేగంపేట జూన్ 21,ప్రభాతవార్త :** యోగా చేయడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చని తెలంగాణా ఛాంబర్ ఆఫ్ ఈ వెంట్స్ ఇండస్ట్రీ (టీసీఈఐ) అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీ సీ ఈ ఐ ఆధ్వర్యంలో గ్లామర్ ఇంటర్నేషన్ డే ఆఫ్ యో గా ను సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఒత్తిడిని తగ్గించేందుకు యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

**సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

బేగంపేట మయూరి మార్గ్ చికోటి గార్డెన్ పార్కులో మయూరిమార్గ్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగా డే వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వివిధ రకాలైన యోగాసనాలు వేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా కు వయస్సుతో సంబంధంలేదని,అన్ని వయసుల వారు యోగా చేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశిడెంట్ శ్రేష్టి,వైస్ ప్రశిడెంట్స్ నాగిరెడ్డి, సుదీప్‌రాయ్,జాయింట్ సెక్రటరీలు కృష్ణ,సాయి ప్రసాద్, ట్రజరర్ లక్ష్మీనారాయణ,ఎంసీ మెంబర్లు నాయర్,చక్రపాణి,ఏవి గోపాల్,హాజీటోచర్ తదితరులు పాల్గొన్నారు.

**మెల్కోటి పార్కులో...**

**సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం హిమాయత్‌నగర్‌లోని మెల్కోటి పార్కులో యోగా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కె.నర్సింగ్‌రావు, సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ప్రసాద్, పార్కు అధ్యక్షుడు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

**సుల్తాన్‌బజార్‌లో...**

అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం శుక్రవారం సుల్తాన్‌బజార్‌లోని పట్టణ ప్రాథిమిక ఆర్యోగ కేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ పద్మజా, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి, ఆర్‌బిఎస్‌కె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మజా, మనోజ్‌రెడ్డి మాట్లాడుతూ మోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.

**గాంధీనగర్ డివిజన్‌లో..**

**చిక్కడపల్లి, జూన్ 21 ప్రభాతవార్త:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్‌లోని స్థానిక పీపుల్స్ పార్కు వద్ద డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయిచంద్ ఆధ్వర్యంలో యోగా గురువులు శ్రీనివాస్, సత్తిరెడ్డిలు యోగాపై శిక్షణ వివిధ అంశాలపై యోగాసనాలు వేశారు. మానసిక రుగ్మతలు, దీర్ఘకాలిక వ్యాధులు ఉపశమనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, బిజెపి నేతలు శ్రీకాంత్, రఘు యాదవ్, సాయి సంతోష్, నీరజ్, పీపుల్స్‌పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గంగరాజు, ప్రేమ్‌కుమార్, శివకుమార్, ఆంజనేయులు, గణేష్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఒత్తిడి, ఆందోళనను తగ్గించడానికి, మానసిక స్థితిని మెరుగుపర్చడానికి, నిరాశ లక్షణాలను తగ్గించి, ఆనందం, శ్రేయస్సు పెంచడానికి యోగా గొప్ప సాధనంగా నిలుస్తుందన్నారు.

**న్యూ ఎరా కళాశాలలో...**

యువత యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని ప్రముఖ విద్యావేత్త, న్యూ ఎరా కళాశాల డైరెక్టర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం న్యూ ఎరా కళాశాలలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు సాధారణ యోగా కసరత్తులతో పాటు ధ్యాన యోగాభాసాలను ప్రదర్శించారు. యోగా టీచర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో**

**మైలార్‌దేవ్‌పల్లి,జూన్ 21 ప్రభాతవార్త :** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్‌లో శుక్రవారం డివిజన్ బిజెపి అధ్యక్షులు అడికె జనార్దన్ ఆధ్వర్యంలో అరతర్జాతీయ యోగా దినోత్సవం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం యోగా చేయటం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.వివేకానంద యోగా సేవా సమితి సేవలను ఆయన కొనియాడారు.పలువురు యోగా గురువులను సన్మానించారు.కార్యక్రమంలో యోగా గురువు సికిందర్, గౌతమి,జోగి రవి,సంతు గౌడ్,ఎన్ను శ్రీనివాస్ రెడ్డి,రమణ బబ్లూ,నవారు మురళీధర్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,రామారావు,శేఖర్,సురేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**రామారం ఉషోదయ కాలనీలో...**

**జీడిమెట్ల, జూన్ 21, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రామారం ఉషోదయ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షుడు సాయి నేత, సాయి ప్రతాప్, సింగారం మల్లేష్, మురళీకృష్ణ, ప్రభాకర్, జానీ, లక్ష్మణ్, శ్రీనివాస్, బాలకృష్ణ, మచ్చేందర్, గుండురావు, శివ తదితరులు పాల్గొన్నారు.

**జీడిమెట్లలో...**

**జీడిమెట్ల, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా సాధనలో కార్పొరేటర్ హమలత సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ యోగా సాధనవల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యమని అన్నారు. ఆరోగ్యానికి, మన శ్రేయస్సుకు విలువైన సంపూర్ణ విధానమని, ప్రకృతిలో ఏకత్వం యొక్క భావాన్ని కనుగొనడానికి ఇది ఒక మార్గమని అన్నారు. ప్రతి ఒక్కరు యోగా చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

**నాచారం డిపీఎస్‌లో..**

**నాచారం, జూన్ 21 ప్రభాతవార్త :** ప్రపంచయోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం డీపీఎస్‌లో ఒకే సారి 8వేల మంది విద్యార్థులతో ఓం శబ్దంతో మైదానం ప్రతిధ్వనించింది. ఈ సదర్భంగా విధ్యార్థులతో యాజమాన్యం యోగా అధునాతన ఆసనాలను ప్రదర్శింపజేయించారు. ఈ వేడుకలు బిజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, స్వామి బోదామయానంద స్వామి హాజరయ్యారు. అనంతరం డీపీఎస్ చైర్మన్ మల్కా కొమురయ్య మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరికి జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు, పాల్గొన్నారు.

**యూసుఫ్‌గూడ పరిధిలో...**

**యూసుఫ్‌గూడ, జూన్ 21, ప్రభాతవార్త :** ఎన్నో సమస్యలతో సతమతమయ్యే తరుణంలో మనిషి ప్రశాంతమమైన జీవితం కోసం యోగా ఎంతో దోహద పడుతుందని నీలిమ ఆసుపత్రి మానేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమా శ్రీనువాస్ అన్నారు. శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి వద్ద వైద్యులు యోగా చేశారు.

**నార్సింగి పరిధిలో...**

**నార్సింగి, జూన్ 21 ప్రభాతవార్త :** ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితంను అనుభవించేందుకు 'యోగా' దోహదం చేస్తుందని బిజెపి అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ కమ్యూనిటీ హాల్, మణికొండ మున్సిపాలిటీలోని కమ్యూనిటీ హాల్‌లో స్థానిక వయోజనులు, యువకులు, విద్యార్థులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటివి చేశారు.ఈ కార్యక్రమంలో అశోక్, బుచ్చిరెడ్డి, జైపాల్‌రెడ్డి, శివరాజ్, వెంకటేష్ యాదవ్, జంగారెడ్డి, రవి యాదవ్, శేఖర్ యాదవ్, కృష్ణయాదవ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్లను తక్షణమే బదిలీ చేయాలి

### -భారత్ ముక్తి మోర్చా డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న వలిగి ప్రభాకర్

**సైఫాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని నగరంలోని గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులు, వరంగల్‌లోని ఎంజిఎం ఆసుప త్రితోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో సంవత్సరాలు తరబడి తిష్టవేసిన డాక్టర్లను తక్షణమే బదిలీ చేయాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఏడాది ప్రభుత్వం డాక్టర్లను బదిలీలు 2013 వరకు చేసిందని, ఆ తరువాత వచ్చిన తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2018 వరకు డాక్టర్లను బదిలీ చేసి ఆ తరువాత బదిలీలు చేయకుండా నిర్లక్ష్యం చేసిందని మోర్చా ఆరోపించింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత్ ముక్తి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వలిగి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రెండు, 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన డాక్టర్లను తప్పనిసరిగా బదిలీ చేయవలసి ఉందని, బదిలీల విషయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో మోర్చా నాయకులు లక్ష్మణ్, వలుగుమాను బలరాం, పజ్జగిరి అంజయ్య, ఎం.దాసు, మీనగా గోపిబోయ పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి : బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 21, ప్రభాతవార్త**

సేవా దృక్పథంలో, సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశ్యంతో ముందు కెళ్లడం అభినందనీయమని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి దివగత పాండు ముదిరాజ్ సంస్మరణ సందర్భంగా ఆయన సతీమణి శకుంతల తనయుడు నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఫతేనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు ఎన్ని ఉన్నా సేవా దృక్పథం లేకుంటే నిరర్థకమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 20వేల పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి దాతృత్వం వల్ల నిరుపేద పిల్లలకు మేలు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, రాజు, రాము, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### యోగాతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో : మంత్రి దామోదర రాజనర్సింహా

**బేగంపేట జూన్ 21,ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నెక్లెస్‌రోడ్డు లోని సంజీవయ్య పార్కులో తెలంగాణా ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా,ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ,ఆయుష్ డైరక్టర్ ఎం.ప్రశాంతి, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా రెడ్డి,సినీనటి కుమారి కౌముది,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోతే శోభన్‌రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ యోగాతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

## పెళ్లి పేరుతో మోసం

### -షాదీ డాట్ కామ్‌లో సైబర్ నేరం

**హైదరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** వరుస పెళ్ళిళ్ళు చేసుకుని కట్నం డబ్బులతో పారిపోయే మాధవ్ కాజీ కేసులాంటి నిత్య పెళ్లి కొడుకు ఘటనల గురించి, మ్యాట్రిమోనీ మోసాల గురించీ వింటూనే ఉన్నాం. ఈ క్రమంలో పెళ్ళి పేరుతో సామాన్యుల డబ్బును దోపిడీ చేస్తున్నారు సైబర్ నేరగాళ్ళు. షాదీ డాట్ కామ్‌లో పరిచయమైన వ్యక్తి పెళ్ళి పేరుతో మోసానికి పాలడిన వైనం నగరంలో చోటు చేసుకుంది. సైబర్ క్రైమ్ పోలీసుల వివరాల ప్రకారం, నగరంలో స్థానికంగా నివాసముంటున్న యువతి(27) ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తోంది. షాదీ డాట్ కామ్‌లో సంబంధాలు చూసే క్రమంలో ఆమెకు పరిచయమైన సైబర్ నేరస్థుడు యునైటెడ్ కిండమ్ ఎన్‌ఆర్‌ఐగా చెప్పుకుని హైదరాబాద్‌లో సెటిలవ్వనున్నట్లు నమ్మబలికాడు. బాధితురాలితో పరిచయాన్ని మరింతగా పెంచుకున్న నిందితుడు, తాను స్వదేశానికి తిరిగి రానున్నట్లు తెలిపాడు. ఆమె నుంచి అందినంత డబ్బు దండుకునే క్రమంలో మూడు విడతలుగా రూ.2,82,200 తీసుకుని పత్తా లేకుండా పోయాడు. తొలుత తనను డిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్ట్‌లో కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారనీ, తాను తెచ్చిన డబ్బును రిలీజ్ చేయడానికి మనీ లాండరింగ్, డ్రగ్ క్లియరెన్స్ సర్టిఫికేట్‌లకై రుసుము పేరుతో అభ్యర్థించగా బాధితురాలు అతడికి కొంత డబ్బు పంపించింది. అనంతరం, యాంటీ టెర్రరిస్టు డిపార్ట్‌మెంట్ నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ కోసం మరికొంత చెల్లించింది. కాసేపటికి ఎక్స్ ఛేంజ్ చార్జెస్ పేరుతో తిరిగి ఇచ్చేస్తానని మభ్యపెట్టి మరింత డబ్బును వసూలు చేశాడు. అనంతరం మరో కారణం చెప్పి డబ్బులడగడంతో ఆమెకు అనుమానమొచ్చి, అతడికి ఇంతకు ముందిచ్చిన క్లియరెన్స్ సర్టిఫికెట్లను పంపమని అడుగగా అతడు పంపించాడు. వాటిని పలుమార్లు పరిశీలించి నకిలీవని గుర్తించిన బాధితురాలు, ఆ పెళ్ళికొడుకు తన నుంచి డబ్బు గుంజుతున్నట్లు తెలుసుకుంది. ఫోన్లో ఈ ప్రస్తావన ఎత్తగానే నిందితుడు కాల్ కట్ చేయడమే కాకుండా ఫోన్ ఆఫ్ చేయడంతో అప్పటికే మోసపోయినట్లు గుర్తించిన బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మ్యాట్రిమోనీ సైట్లతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించారు.

## ఇండ్ల కేటాయింపు జరిగేలా కృషి చేయాలి

**సికింద్రాబాద్, జూన్ 21 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని హమాలీ బస్తీలో ప్రభుత్వం నిర్మించిన 60 ఇండ్లను స్థానికులకు వెంటనే కేటాయించేందుకు కృషి చేయాలని కోరుతూ గృహ నిర్మాణం పరిరక్షణ కమిటీ సభ్యులు లష్కర్ సాధన సమితి కమిటికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కమిటీ కార్యాలయంలో వారు కలిసి ఈ విషయమై వినతి పత్రాన్ని అంద జేశారు. హమాలీబస్తీలో 272 ఇండ్లు నిర్మించాలని 2012లో ప్రతిపాదించగా 2014లో ఇండ్ల నిర్మాణం పూర్తయింది. వివిధ కారణాల వల్ల అప్పట్లో కేవలం 60 ఇండ్ల కేటాయిం పు పెండింగ్‌లో పడింది. ఇండ్ల కేటాయింపు జరిపేలా కృషి చేయాలని వారు గుర్రం పవన్‌కుమార్ గౌడ్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, రవి, నర్సింగ్‌రావులతో పాటు లష్కర్ సాధన సమితి సభ్యులు బాల్‌రాజ్ యాదవ్ ఇతర నేతలు పాల్గొన్నారు.



వినతి పత్రం సమర్పిస్తున్న హమాలీబస్తీ ప్రజలు

## వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:** తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు గత ప్రభుత్వం కృషి చేసిందని సంగారెడ్డి 15 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి ప్రసంగించారు. కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం,కాసాల బుచ్చిరెడ్డి, జడ్పీటిసి సభ్యులు సునీత మనోహర్ గౌడ్, మాజీ జడ్పీటిసి సభ్యులు మనోహర్ గౌడ్, పట్నం రవితేజ, ఏఈ, ఎంపిడిఓ సంగన్న, గొల్ల రాజు, సాయన్న, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సమస్యలపై పోరాటం



రాంనగర్ ముదిరాజ్ నూతన కార్యవర్గ దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూన్ 21, ప్రభాతవార్త :** ముదిరాజ్‌లకు రావాల్సిన హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని సిద్దిపేట పట్టణంలోని రాంనగర్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు తోట్ల పర్శరాములు అన్నారు. శుక్రవారం రాంనగర్ ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోట్ల పర శ్రరాములు, ఉపాధ్యక్షులుగా కృష్ణ, కార్తీక్, పరశురాములు, లింగం, నరేష్, ప్రధాన కార్యదర్శులుగా నవీన్, మహేష్, యాదగిరి, రాజు, కార్యదర్శులుగా మహేష్, ప్రశాంత్, కోశాధికారిగా వెంకటేష్, ప్రచార కార్యదర్శిగా శేఖర్‌లతో పాటు గౌరవాధ్యక్షులుగా బర్ల మల్లికార్జున్, బందారం రాజు, మండల చంద్రయ్య, రంగయ్య, శ్రీశైలం, లింగం, రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర ్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతకు ముందు నాసర్‌పూర ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షులు బైరి యాదగిరి, పర్శరాములులను కుల సంఘం నాయకులు సత్కరించారు.

## నీట్ పేపర్ లీకేజీ దేశంలోనే అతి పెద్ద స్కామ్

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య



అక్కన్నపేట మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**అక్కన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త :** నీట్ పేపర్ లీకేజి దేశంలోనే అతి పెద్దస్కామ్ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం మండల కేంద్రంలోని అక్కన్నపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా అయన మాట్లాడుతూ దేశంలోనే ఎంతో ప్రతిష్టత్మకంగా నిర్వహించే పరీక్షలలో నీట్ ఒకటని అలాంటి పరీక్షకుఉ సంబంధించిన యూజీ ప్రవేశపరీక్ష పేపర్ లీకేజితో అక్రమాలకు బిజెపి తెరలేపిందన్నారు. బిజెపి తప్పుడు పనులు చేస్తూ దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్నామని చెప్పుకుంటూ దేశాన్ని సర్వ నాశనం చేస్తుందని మండిపడ్డారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. విదా ్యర్థులకు అన్యాయం చేస్తే చూస్తూ ఉరుకోమన్నారు. నీట్ పేపర్ లీకేజిపై తక్షణమే సిబిఐతో విచారణ చేయించాలని లేనియెడల అందోళనలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చింతల మల్లారెడ్డి, వేములు శ్రీనివాస్, ధారవత్ తిరుపతి నాయక్, చింతల బాలరాజు, బెజ్జంకి సారయ్య, కరోంబోతూ రవి, ఎం.డి.అక్బర్, పులికాశి రమేష్, కాశబోయిన ఎల్లయ్య, పత్తిపాక త్రిమూర్తి, చొక్కం గణేష్, నాకీర్తి మునిరాజ్, భాస్కర్ నాయక్, లింగాల కనకయ్య, కాశబోయిన వెంకటయ్య, బొమ్మ నవీన్, తొందూరి ఎల్లయ్య, గుగులోతు రాజు నాయక్, అర్జున్ నాయక్, రాజయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫారూక్‌జానీ



ఫారూక్‌జానీకి నియామకపత్రం అందజేస్తున్న మైనంపల్లి హన్మంతరావు

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):** యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఫారూక్ జానీని నియమించినట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైద్రాబాద్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుల చేతులమీదుగా ఫారూక్‌జానీకి నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఆంక్షరెడ్డికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మాజీఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావులకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, సీనియర్ నాయకులు సమీర్, జహీర్, ఎక్బాల్, చంద్రయ్య, అంజద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రొ. జయశంకర్ వర్ధంతి

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):** తెలంగాణనే ఊపిరిగా, తెలంగాణ జెండా తన ఎజెండాగా మూడున్నర కోట్ల ప్రజలను ఏకం చేసిన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పరితపించిన ప్రొఫెసర్ జయశంకర్ వర్థంతిని గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రొఫెసర్ జయశంకర్ ముఖ్యకారణమని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు దశ దిశ నేర్పించిన గురువు ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్రంలో పది సంవత్సరాల సుపరిపాలన అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అన్నారు. రాష్ట్రానికి ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తిదాయకమని, ఈరోజు ఆయనను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్యాణ్‌కార్ నర్సింగరావు, ఉమర్, మల్లేశంగౌడ్, బాకి స్వామి ఉన్నారు.



జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు



బెజ్జంకిలో యోగా చేస్తున్న దృశ్యం



రాయపోల్‌లోని పాఠశాలలో...



చిన్నశంకరంపేటలో...



గీతమ్‌లో...



మంజీరా విద్యాలయంలో యోగా చేస్తున్న చిన్నారులు



యోగా గురువులకు సన్మానంచేస్తున్న బిజెపి నేతలు



కొండపాకలో...



గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో

# ఆరోగ్యకర జీవితానికి తప్పనిసరి యోగా

**బెజ్జంకి, జూన్ 21, ప్రభాతవార్త:** ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందాలంటే ప్రతి ఒక్కరూ యోగా చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయన స్వగ్రామం దేవక్కపల్లిలో రైతులతో కలిసి పొలాల వద్ద యోగా చేసి రైతులకు యోగా పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు జంగిడి కమలాకర్‌రెడ్డి, బీరం చంద్రారెడ్డి, రావుల రాజిరెడ్డి, కరివేద చంద్రారెడ్డి, కొమ్ము నాగరాజు, జనగాం రవి, రైతులు పాల్గొన్నారు.

### రాయపోల్‌లో...

**రాయపోల్ జూన్ 21 ప్రభాతవార్త :** ప్రతిరోజు యోగా చేయడం వల్ల మనిషి జీవితం ఆరోగ్యకరంగా ఉంటుందని బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాయపోల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి పలు యోగాసనాలు వేసారు. కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, కనకరాములు, బిజెవైఎం మండల అధ్యక్షులు సుకేందర్‌రెడ్డి, కరుణాకర్, శ్రీకాంత్, మహేష్, కృష్ణ, నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు

### గజ్వేల్‌లో...

**గజ్వేల్ టౌన్, జూన్ 21 (ప్రభాతవార్త):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ బి.ప్రియాంక అన్నారు. గజ్వేల్ కోర్టు ఆవరణలో శుక్రవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రపంచీకరణ కారణంగా జీవనశైలి మారుతున్న నేపథ్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా ఒక అద్భుతమైన సాధనమన్నారు. అనంతరం నెహ్రూ యువకేంద్ర, సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ప్రముఖుల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండరి, న్యాయవాదులు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిని నర్సింలు, యోగా సంస్థ ప్రతినిధులు డాక్టర్ నరేష్‌బాబు, శ్రీప్రసన్న, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నర్సింహాచారి, యామిని, యోగా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ పాఠశాలలో...

**గజ్వేల్ టౌన్, జూన్ 21 (ప్రభాతవార్త):** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలు ప్రాణాయామం చేయడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, విద్యార్థులు విద్యార్థి దశ నుండే యోగాసనాలు వేయడం అలవర్చుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి పేర్కొన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌లోని మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ గోపి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ యోగా ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా యోగా ఆసనాలు వేసి అందరి మన్ననలు పొందిన అంకిత, వైష్ణవిలను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దేవరాజు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో...

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలు, ప్రాణాయామం, చేయడం ఉత్తమమని పేర్కొన్నారు. యోగా సర్వరోగ నివారిణి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గీత, ఫార్మసిస్టు నర్సింలు, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతికుమారి, హెడ్ నర్సు రోజ్‌మేరీ, వరలక్ష్మి, అరుణ, సుమజ్యోతి, బీనామాధురి, లక్ష్మి, మెహరాజ్ భాను, పోచమణి, శ్రీలత, రాము, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### కొండపాకలో...

**కొండపాక, జూన్ 21, ప్రభాతవార్త :** విద్యార్థులకు చిన్నతనం నుంచే చదువుతోపాటు యోగ నేర్పిస్తే వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సం రోజు కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో భాస్కర్‌రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయుల బృందం యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగ మాస్టర్ గంగాపురం శ్రీనివాస్ యోగలోని అసనాలను చేయిస్తు వాటి ఉపయోగాలను తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి అనసూయ, మాజీ ఉప సర్పంచ్ అరె భాస్కర్. కార్యదర్శి స్వప్న, హస్టల్ వార్డెన్ పర్శరాములు, మంచాల కనకరాములు తదితరులు పాల్గొన్నారు.

### యోగా గురువులకు సన్మానం

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామాయంపేట పట్టణంలోని యోగా గురువులు మద్దెల భరత్, బొంతల సత్యనారాయణలకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ యోగాను ప్రపంచానికి అందించి అంతర్జాతీయంగా గొప్ప గుర్తింపు తెచ్చారని అన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు దయానందరెడ్డి, ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, సీనియర్ నాయకుడు జంగంపల్లి శంకర్‌గౌడ్, బిక్షపతి, వినోద్‌కుమార్, రామకృష్ణ, ప్రవీణ్, రమేష్, నరేందర్, బాలరాజ్, కార్తిక్, దామోదర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### మంజీరా విద్యాలయంలో...

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 21, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మంజీరా విద్యాలయంలో యోగా గురువు ప్రవీణ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, వాసవి, ప్రధానోపాధ్యాయులు సురేష్, సుధాకర్, శ్రీనివాస్, జయప్రకాష్ పాల్గొన్నారు.

### వివేకానంద విద్యాలయంలో...

10వ అంతర్జాతీయ యోగాదినోత్సవాన్ని పురస్కరించుకొని వివేకానంద విద్యాలయంలో,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వేడుకలు యోగా గురువు మద్దెల భరత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది.

### చిన్నశంకరంపేటలో...

**చిన్నశంకరంపేట, జూన్ 21, ప్రభాతవార్త:** పట్టణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు రాచర్ల అశోక్, మండల ప్రధానకార్యదర్శి దశరథం, పట్టణ అధ్యక్షులు ఆకుల రాజు, శక్తి కేంద్రం ఇంచార్జి మేడి శ్రీమన్, సీనియర్ బిజెపి నాయకులు యాచం వెంకన్న, నాయకులు శంకర్, రాము, యుగంధర్, శివ పాల్గొన్నారు.



తారా కళాశాలలో

### గీతమ్‌లో...

**పటాన్‌చెరు, జూన్ 21,ప్రభాతవార్త:** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, హైదరబాద్ శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారత కోసం యోగా అని ఇతి వృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఎన్‌సీసీ క్యాడేట్లు, విద్యార్థులు, అధ్యాపకులు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత గీతం హైదరబాద్ ప్రోవెస్ట్ చాన్సలర్ ప్రొఫెసర్ డీఎస్ రావు హాస్పిటాలిటి డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ ప్రసంగంతో ఈ వేడుకలు ప్రారంభ మయ్యాయి. యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వారు నొక్కి చెప్పారు. యోగా సాధారణ అభ్యాసం, ఒత్తిడిని అధిగమించడంలో సహాయపడటంతోపాటు, ఆరోగ్యకరమైన శరీరం, మనస్సుకు ఎలా దారితీస్తుందో వారు వివరించారు. ఇతర ఔత్సాహిక సాధకులతో కలిసి ప్రొఫెసర్ రావు, ఫిలిప్ ఇద్దరు యోగా సాధనలో చురుకు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా నిపుణుడు బాలక్రిష్ణ పాల్గొని యోగ సాధనను చేయించడంతో పాటు జీవితంలో యోగా శాస్త్రీయ ఔచిత్యం ప్రాముఖ్యతలను సాధకులకు వివరించారు.

### తారా కళాశాలలో...

**సంగారెడ్డి టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:** తార డిగ్రి కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఎన్‌సిసి బెటాలియన్ బల్విందర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు యోగతో కలిగే ప్రయోజనాలపై వివరించారు.ఉదయం లేదా సాయంత్రం యోగ చేయాలని సూచించారు. క్రమం తప్పకుండా నిత్యం యోగ చేస్తే ఆరోగ్యంగా ఉండటం తధ్యమన్నారు. కార్యక్రమంలో ఫిజికల డైరెక్టర్ అశ్విని, ఎన్‌సిసి కాడేట్స్, తారా కళాశాల ప్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బీసి సెల్ మండల అధ్యక్షుడిగా రాజశేఖర్

**మొయినాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ మొయినాబాద్ మండల అధ్యక్షుడిగా మొత్కుపల్లి గ్రామానికి చెందిన తైదల రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం చేవెళ్ల క్యాంపు కార్యాలయంలోఎమ్మెల్యే యాదయ్య చేతులమీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి రాజశేఖర్ క్రియాశీల కార్యకర్తగా బిఆర్ఎస్‌పార్టీకి సేవలందించారన్నారు. ఆయనచేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవీబాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ మొయినాబాద్ మండల అధ్యక్షుడు తైదల రాజశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య నాయకత్వంలో బిఆర్ఎస్ మరింత బలోపేతానికి తన వంతు శాయశక్తుల పని చేస్తానన్నా రు. తనకు పదవీ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## అనాథ విద్యార్థికి అండగా నిలిచిన ఉప్పల వెంకటేష్

**తలకొండపల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** తలకొండపల్లి పడమటి తండా గ్రామానికి చెందిన నవీన్ తండ్రి గోపాల్ నాలుగు సంవత్సరాల క్రితం చనిపోగా తల్లి నెల క్రితం చనిపోయింది. దీంతో అతడు అనాథ అయ్యాడు. అయితే నవీన్‌కు చదవుపై ఆసక్తి ఉండడంతో అదే గ్రామా నికి చెందిన పి రవి బిఆర్ఎస్‌కార్యకర్త ఉప్పల వెంకటేష్‌ను సంప్రదిం చడం జరిగింది. ఉప్పల వెంకటేష్ వెంటనే స్పందించి అమన్‌గల్ ప్రజ్ఞ రెసిడెన్షియల్ స్కూల్లో జాయిన్ చెయించడం జరిగింది. ఉప్పల వెంకటేష్‌కు తండా నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆమన్‌గల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నలాపురం శ్రీనివాస్‌రెడ్డి తలకొండపల్లి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎంపిఓకు సన్మానం

**కడ్తాల్,జూన్ 21 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయం లో మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మధుసూ దనాచారి మంచాల మండలానికి బదిలీ అయిన సందర్భంగా కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి స్థానిక నేతలతో కలిసి ఎంపిఓను సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు సంవత్సరాల నుంచి గ్రామ పంచాయ తీలలో ఎంపిఓ సేవలను గుర్తు చేశారు. పల్లె ప్రగతి తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ మొదలగు కార్యక్రమాలలో సర్పంచ్‌లకు, ఎంపిఓ సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఎంపిఓను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉండాలి

**పెద్దేముల్, జూన్ 21, ప్రభాతవార్త:** పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండాలని కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో ఏరువాక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. పశువులను శుభ్రంగా కడిగి వాటిని రంగురంగులతో అందంగా అలంకరించారు. ఎడ్లబండ్లను గ్రామంలోని వీధులగుండా ఊరెగింపుగా తీసుకెళ్ళి దైవాలయాల చుట్టు ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతిని పూజించే పండుగే ఏరువాక పున్నమి అని అన్నారు. నాగలి లేనిదే పని జరగదు రైతు లేనిదే పూట గడవదని, అలాంటి సాంప్రదాయ పండుగే ఏరువాక పున్నమి అన్నారు. వ్యవసాయ పనులను ప్రారంభించడానికి ముందు భూమి పూజచేయడం వేదకాలం నుంచి వస్తున్న ఆచారమని, ఇందు కోసం పెట్టిన ముహూర్తమే ఏరువాక పున్నమి అని అన్నారు.

# నర్సారెడ్డి ఆధ్వర్యంలో కలిసికట్టుగా పనిచేస్తాం

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):** జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డితోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలోనే గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రతిపక్షాలకు ధీటుగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని చెప్పుకోవడం సిగ్గుచేటని, భవనాలు నిర్మించినంత మాత్రాన అభివృద్ధి అవుతుందా అని విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీపై నమ్మకం లేకపోవడం వల్లే ప్రజలు బిఆర్ఎస్‌ను బొందపెట్టి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. బిఆర్ఎస్ నేతలకు ప్రజలపై నిజంగా ప్రేమ ఉంటే గత ఏడు సంవత్సరాల క్రితం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు కెసిఆర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి ముఖ్యమంత్రిని చేసినా కనీసం డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ మంత్రి గీతారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డిలు నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం ప్లాట్లు కేటాయించారని, వాటిని బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొని 5వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తామని చెప్పి 1250 ఇండ్లను పూర్తిచేశారని, వాటిని సైతం లబ్ధిదారులకు అందించలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలనను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నర్సారెడ్డి వెంటే ఉన్నారని అన్నారు.



మాట్లాడుతున్న ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి



గాంధీభవన్ వద్ద గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

## గాంధీభవన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు గాంధీభవన్ వద్ద నీట్ పరీక్షను రద్దు చేయాలని ర్యాలీ నిర్వహించగా శుక్రవారం టిపిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున గాంధీభవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 5న నిర్వహించిన నీట్ పరీక్షలో అవకతవకలు జరిగాయని, 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం మంచిదికాదన్నారు. వెంటనే నీట్ పరీక్షపై పునరాలోచించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. గజ్వేల్ నుంచి వెళ్ళిన వారిలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, న్యాయవాది గోపాల్‌రావు, క్యాసారం బాబా, ఎస్సీ సెల్ నాయకులు కృపానందం, భాస్కర్, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, మోచి ప్రభాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**బెజ్జంకి, జూన్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంసాగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘణపురం తిరుపతి సతీమణి, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ముక్కిస నీలంబరంరెడ్డి ఇటీవల పలు కారణాలతో మృతి చెందగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌గుప్తా, రాజయ్య, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, శేఖర్‌బాబు, రామరావు, తిరుపతిరెడ్డి, అర్జున్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**యాచారం జూన్21,ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం యాచారం మండల విద్యాధికారి కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ మాట్లాడుతూ...మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 24వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయల ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు.24న చేపట్టి న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికులు నరేందర్, నర్సమ్మ, హంసమ్మ, నాగమ్మ, సుగుణమ్మ, జంగమ్మ పాల్గొన్నారు.



బొమ్మారెడ్డి గూడెం తండాలో భవాని మాత ఆలయం

## నేడు భవాని మాత ఆలయ 19వ వార్షికోత్సవం

**చౌటకూరు, జూన్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలో భవాని మాత సేవలాల్ మహారాజ్ 19వ వార్షికోత్సవ జాతర ఉత్సవాలను ఈనెల 22వ తేదీన బాలబ్రహ్మచారి సంతనతపస్వీరామ్‌రావ్ మహారాజ్ ఆశీస్సులతో ఏరువాక పూర్ణమి పర్వదినాన నిర్వహిస్తున్న ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని రంగురంగులతో అలంకరించారు. రెండు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. 22న అమ్మవారికి క్షీరాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, హోమాలు, జండావిష్కరణ, ఏరువాక మీటో పోలి బోగ్ పూజ, భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నెల 23న గిరిజన సంప్రదాయాలతో మహిళల భోనాల ఊరేగింపు, బక్రా పూజ, మహా భోగ్ బండార్ నిర్వహిస్తారన్నారు.

## ఏడుపాయల్లో ఘనంగా పల్లకి సేవ

**పాపన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పరిసరాల్లో పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం పల్లకిసేవ నిర్వహించారు. ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకిలో ప్రతిష్ఠించి భజనలు చేస్తూ, అమ్మవారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్, ఇఓ వినోద్‌రెడ్డి, పాలక వర్గం సభ్యులు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు సత్కారం




ప్రతిభ చాటిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:** కష్టపడితే ఫలితం దక్కడం తద్యమని క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాఘవేందర్ అన్నారు. వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో క్లాస్‌మేట్, బీహెచ్ఈఎల్, ఆర్సిపురం ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి 20 మంది టాపర్‌లను ఎంపిక చేసి 1,116 నగదును శాలువా కప్పి ఒక పతకం, సర్టిఫికెట్, 5 నోట్ పుస్తకాలు, క్లాస్ మేట్ క్లబ్ నుంచి 2 పెన్నులు అందచేశారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్, క్లబ్ ఆర్సిపురం అధ్యక్షులు జయ ప్రకాశ్, రాఘవేందర్‌రావు, హైదరాబాద్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మణికంఠ, అసిస్టెంట్ ఇంజనీర్ కె.సత్యనారాయణ, బుచ్చు శ్రీధర్, దినేష్, రణదీప్ రెడ్డి, ప్రభాకర్‌గుప్తా, టి కృష్ణ, బచ్చు కృష్ణ, బి మాల్లారెడ్డి పాల్గొన్నారు.

## మల్గిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి



మల్గిలో ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న రైతులు

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:** మండలపరిధిలోని మల్గి గ్రామంలో శుక్రవారం ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని అందంగా అలంకరించిన ఎడ్ల బండ్లను ఊరేగించారు. గ్రామంలోని గౌనికమాన్‌కు మామిడి, అరటి ఆకు తోరణాలు కట్టి ముస్తాబు చేశారు. హనుమాన్ ఆలయం నుంచి ఇస్మాయిల్ ఖాద్రివరకు ఎడ్లబండ్లను భజాబజంత్రీలతో ఊరేగించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారుతి, ఎంపిటిసి సభ్యులు శివానంద్ శ్రీపతి, వార్డు మాజీ సభ్యుడు విఠల్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సిద్దారెడ్డి, నాయకులు అర్జున్, భీమన్న, విఠల్, మొగులప్ప, శంకర్, వైద్యనాథ్, ప్రతాప్‌రెడ్డి, రాజు, జైపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, మారుతి, మహేష్, కృష్ణ, నగేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**ముక్టాపూర్‌లో...**



ముక్టాపూర్‌లో ఎడ్లను ఊరేగిస్తున్న దృశ్యం

**నాగల్‌గిద్ద, జూన్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్టాపూర్ గ్రామంలో శుక్రవారం ఏరువాక పౌర్ణమిని ఘనంగా జరుపుకున్నారు. రైతులు సాకుతున్న పశువులన శుభ్రంగా కడిగి రంగు రంగులు అద్ది, రంగు రంగు తాళ్లలో అందంగా అలంకరించారు. గ్రామంలోని ఆలయం చుట్టూ ఎడ్లను ప్రదక్షిణలు వేయించారు. రైతులు తమ తమ వ్యవసాయ భూములకు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మామిడ్గిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:** మండలంలోని మామిడ్గి గ్రామంలో శుక్రవారం శానిటేషన్ స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామంలో పరిసరాలను పరిశుభ్రం చేశారు. గ్రామంలోని చెత్తను తొలగించి మురుగు కాల్వలను పరిశుభ్రం చేయించారు. గ్రామస్థులు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు చొరవ తీసుకోవాలని, పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉండగలుగుతామని ఎంపిడిఓ సురేష్ పేర్కొన్నారు.



మామిడ్గిలో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న దృశ్యం



పాపన్నపేటలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో...




రాయిపల్లిలో...



చింతకుంటలో కూలీలతో యోగాసనాలు...




మాణిక్‌ప్రభు పాఠశాలలో...



గుమ్మడిదలలో...



వెల్దుర్తిలో..



హత్నూరలో...

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**పాపన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు మండలంలోని యుసుఫ్‌పేట ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు యోగాసనాలు వేశారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో విద్యార్థులు యోగసనాలు వేశారు. యోగ వల్ల కలిగే ప్రయోజలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్, అంజాగౌడ్, మంగ నరసింహులు, చెన్నమ్మోల కిషన్, యాదయ్య, అనిల్, రియాజ్, నింగప్ప, కృష్ణ, భట్టు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో...**

**చౌటకూరు, జూన్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎన్‌సిసి క్యాడెట్స్, ఎన్సీసి అధికారి భాస్కర్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులు యోగాసనాలు వేశారు. సూర్యనమస్కారాలతో యోగ ఆరంభించి పద్మాసనం, దనుర్వాసం, మత్స్య ఆసనంలాంటివి విద్యార్థులు 1 గంట పాటు వేశారు. యోగతో ఆరోగ్యం అదుపులో ఉండటమే కాకుండా జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్, మల్లేశం, ఎలీషా, సురేష్, శ్రీకృష్ణ, రమాదేవి, లలితాదేవి, అనిత పాల్గొన్నారు.

**రాయిపల్లిలో...**

**మనూర్, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని గురువారం ఎస్‌బిఐ ఫౌండేషన్, భవిష్య భారత్ ఆధ్వర్యంలో మండలంలోని రాయిపల్లి లోని యూత్ ట్రైనింగ్ కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. నిత్యం యోగ చేస్తే కలిగే ప్రయోజనాలపై యోగ శిక్షకులు రాజశేఖర్ అవగాహన కల్పించారు. కార్యక్రమం లో భవిష్య భారత్ సభ్యులు సురేష్, జహంగీర్, జహీర్, అసద్, పవన్, యూత్ ట్రైనింగ్ కేంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

**వడ్డెన్నగూడ తండాలో...**

**కంది, జూన్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వడ్డెన్నగూడ తండా శివారులోని అమ్రిత్ సరోవర్‌లో శుక్రవారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి డిపిఓ టి.సాయిబాబ ముఖ్యఅతిథిగా హాజరై నిత్యం యోగతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ, మహేందర్, ఏపిఓ గురుపాదం, పంచాయతీ కార్యదర్శి, ఈసి, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొని యోగసనాలు వేశారు.

**జోగిపేటలో...**

**జోగిపేట, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జోగిపేటలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం జోగిపేటలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ప్రతిఒక్కరికీ ఎంతగానో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ డాక్టర్ అనంతరెడ్డి, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, రంగ సురేష్, చందర్, కాంగ్రెస్ నాయకులు పట్లోల్ల ప్రవీన్, న్యాయవాదులు ఎస్.క్రిష్టారెడ్డి, అల్లె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చింతకుంటలో...**

మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో అమృత్ సరోవర్ పని ప్రదేశంలో కూలీలతో యోగాసనాలు వేయించారు. యోగా ప్రాముఖ్యతను, దానివల్ల కలిగే లాభాలను కూలీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బాలయ్య, స్పెషల్ ఆఫీసర్, ఎంపిడివో రాజేష్ పాల్గొన్నారు.

**మాణిక్‌ప్రభు పాఠశాలలో...**

**జహీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని మాణిక్‌ప్రభు పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమానికి యోగ శిక్షకులు బరూర్ దత్తాత్రిముదిరాజ్, రాజగిరి రవికుమార్ హాజరై విద్యార్థులతో యోడిసనాలు వేయించారు. యోగతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ప్రధానోపాధ్యాయులు మారెల్లి వెంకటయ్య, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

**హత్నూర మండలంలో...**

**హత్నూర, జూన్ 21, ప్రభాతవార్త:** యోగా దినోత్సవం శుక్రవారం హత్నూర మండలంలో ఘనంగా నిర్వహించారు. అమృత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన, హత్నూర మండలం నవాబుపేటలోని ఉపాధిహామీ పథకంతో చేపడుతున్న పనులు జరుగుతున్న చోట, నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ఎంపిడిఓ శంకర్, ఎంపిఓ సువర్ణ, పంచాయతీ కార్యాదర్శి శిరీష, ఎపిఓ, టిఎ, ఇసి పీల్డ్‌అసిస్టెంట్ శేఖర్, ఉపాదిహామీ పథకం కూలీలు పాల్గొని యోగా అసనాలను చేశారు.

**రత్నపురి కళాశాలలో.....**

మండలం పరిధిలోని రత్నపురి పాలిటెక్నిక్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ డాట్ల వెంకటరామరాజు మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి రఘు తదితరులు పాల్గోన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, జూన్ 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల, కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు యోగాసనాలు వేశారు. యోగా తనువును, మనస్సును, ఆత్మను ఏకంచేసి మనిషిలో దివ్యత్వాన్ని నింపుతుందని ఉపాధ్యాయులు అన్నారు. పాఠశాలల ఆవరణలో విద్యార్థులు పలు యోగాసనాలతో అలరించారు. అలాగే స్థానిక ఉన్నతపాఠశాలలో ఎంఈవో యాదగిరి, హెచ్ఎం సాంబయ్యతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, కస్తూరిభా గాంధీ పాఠశాలు ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. విద్యార్థులు చక్కగా యోగాసనాలు వేశారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల, జూన్21 ప్రభాతవార్త:** మనస్సును, శరీరాన్ని ఏకం చేసేదే యోగా అని వివేకానంద స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు, యోగా గురువారం ఎస్. భిక్షపతిరెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుమ్మడిదలలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థులకు యోగాసనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతిరెడ్డి మట్లాడుతూ సమాజంలో ప్రతి మనిషి యోగాసనాలతో జీవిత మనుగడను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, ఇన్‌ఛార్జి విద్యాధికారి రాంబాబు, ఉపాధ్యాయులు జల్లిపల్లి బ్రహ్మం, ప్రసాద్, మేడ్చల్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పాతూరి సుధాకర్‌రెడ్డి, యోగా గురువు భూలక్ష్మీ, సందపురం కృష్ణ, నేరుడి భిక్షపతి, ఎన్ వెంకటేష్, రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శంకర్ గుప్తా, పుట్ట సత్తయ్య, శ్రీధర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, విజయేందర్‌రెడ్డి, రమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



శిథిలావస్థకు చేరిన భవనాలు

## ఐటిఐలో శిథిలావస్థకు చేరిన భవనాలు

**హత్నూర, జూన్ 21, ప్రభాతవార్త:** హత్నూరలోని ప్రభుత్వ ఐటిఐలోని భవనాలకు మరమ్మత్తులు చేయించాలని స్థానికులు సంబందిత అధికారులను కోరుతున్నారు. హత్నూర గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం ప్రభుత్వ ఐటిఐని సందర్శించారు. భవనం శిథిలావస్థకు చేరుకుందని, పిల్లర్లలోని ఇనుప రాడ్లు బయటకు తేలాయని, స్లాబ్‌ల పెచ్చులు ఊడుతున్నాయని అయినప్పటికి సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. వర్షాకాలం కావడంతో గదరగతి గదులలో చదువుకోవడం విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని అన్నారు. ఐటిఐకి వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం సక్రమంగాలేదని అన్నారు. ఐటిఐకి వచ్చే రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులే ఎక్కువగా ఉన్నాయని, దీనితో విద్యార్థి సకాలంలో తరగతులకు హాజరుకా లేకపోతున్నారని అన్నారు. ఈ రూట్‌లో ఆర్డీనరి బస్సులు ఏర్పాటు చేయాలని దుర్గేశ్వర్‌రెడ్డి, పి.నరేందర్, జి.రాములు, ఎల్లేశ్ తదితరులు అధికారులను కోరుతతున్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

**కొల్చారం, జూన్21 ప్రభాతవార్త:** విద్యార్థులకు విద్యార్థి దశ ఎంతో కీలకమని మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాతంగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతస్థానానికి చేరుకోవాలని అకాంక్షిస్తున్నట్లు తుక్కాపూర్ బీజేపీ యువ నాయకులు శివ్వప్పగారి సతీష్‌కుమార్, ఆయిలి కృష్ణ అన్నారు. శుక్రవారం తుక్కాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు వారు నోటుబుక్స్, క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలోని పిల్లలు ఇబ్బందులకు గురి కావద్దని, ఆర్థిక అసమానతలు ఉండొద్దని ఉద్దేశంతో విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షిస్తూ నోట్ బుక్స్ క్రీడా సామాగ్రిలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శివ్వప్పగారి మాధవి శ్రీశైలం, నాయకులు దోడ్ల ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు రవీందర్, యాదగిరి, గ్రామస్థులు దత్తురావు, ఆయిలి రాములు, యువకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, జూన్ 21, ప్రభాతవార్త:** నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతిష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధి గవ్వలపల్లిలోని 33/11 కేవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా ఉండదని ఆ శాఖ ఏఈ సతిష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఉప కేంద్రం పరిధిలోని సంగాయపల్లి, గవ్వలపల్లి, కొండాపూర్, గవ్వలపల్లి చౌరస్తా, అగ్రహారం, అంబాజీపేట, గవ్వలపల్లి తాండ, కొండాపూర్ తండాలలో ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదని వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, జూన్ 21, ప్రభాతవార్త:** పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరిపిన బిజెపి టౌన్ అధ్యక్షుడు కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బొల్లారం పారిశ్రామికవాడలోని స్నేహ లిఫ్టు పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్న తేజేశ్వర్ రావు ప్రమాదవశాత్తు మృతి చెందాడు. పరిశ్రమ యజమాన్యం బాధితులకు ఐదు లక్షల రుపాయల నష్టపరిహారం ఇస్తానని చెప్పడంతో బాధితులు ఆంద కృష్ణారెడ్డికి తెలపడంతో ఆయన పరిశ్రమ యజమాన్యంతో చర్చలు జరిపి 21 లక్షల రుపాయలను నష్టపరిహారం ఇచ్చేందుకు పరిశ్రమ యజమాన్యం అంగీకరించింది. ఈ సందర్భంగా ఆనందర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బతుకు దెరువు కోసం పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు తాను ఏ కష్టం వచ్చినా వారిని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

## నారాయణఖేడ్‌లో ఘనంగా ఏరువాక

**నారాయణఖేడ్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:** పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఏరువాక పౌర్ణమిని భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. రైతులు పశువులను రంగురంగులు అద్ది రంగు రంగు తాళ్లతో ముస్తాబు చేసి పూజలు నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాల చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేయించి ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



జయశంకర్ వర్ధంతిలో పాలొన్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

## ఘనంగా జయశంకర్ సార్ వర్ధంతి

**రామచంద్రాపురం, జూన్ 21, ప్రభాతవార్త:** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలను శుక్రవారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలోగల వార్డు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జయశంకర్ సార్ చిత్రపటానికి కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలునిర్వహించి ఘనంగా నివాళులర్పించారు.

**భక్తి శ్రద్దలతో కనకదుర్గ 6వ వార్షికోత్సవం...**

మాక్స్‌వెల్ సొసైటీ కాలనీలోని శ్రీపంచముఖి ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ కనకదుర్గ ఆలయ 6వ వార్షికోత్సవాల ఉత్సవాలకు కార్పోరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎల్ఐజి అధ్యక్షులు యాదగిరిరెడ్డి, సర్కిల్ కార్యదర్శి భాస్కట్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు రాణి యాదవ్, మైనార్టీ కార్యదర్శి గౌస్, ఎల్ఐజి సొసైటీ సభ్యులు రాజలింగం, శామ్యూల్, లక్ష్మణ్, రాంబాబు, బిఆర్ఎస్ నాయకులు పటి సత్యనారాయణ, బస్వరాజ్, తిలావత్, బిన్న, సంపత్‌గౌడ్, జైపాల్, రాకేష్, శేఖర్, మ్యాక్స్ సొసైటీ ఆలయ కమిటి సభ్యులు నంద గోపాల్, నర్సయ్య, మహిళా నాయకురాలు శ్రీలత, సీనియర్ సిటీజన్ వైకుంఠ రావు, వెంకట్‌రెడ్డి, రాములు, విష్ణు చారీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్‌లో...**



నారాయణఖేడ్‌లో జయంశంకర్ సార్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, జూన్ 21, ప్రభాతవార్త: తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూజలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాహెర్ అలీ, నియోజకవర్గ కాంగ్రెస్ బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్‌ల అధ్యక్షులు సాయిలు పటేల్, సాయిలు, నెహ్రూనాయక్, మాజీ జడ్పీటిసి సభ్యులు చందర్‌నాయక్, నాయకులు గుత్తి రామేష్, మూడ శ్రీను, మాణ్యించారి, యాదగిరి, గౌస్ పాల్గొన్నారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి శ్రీనివాస్‌రెడ్డి

**తొగుట, జూన్ 21, ప్రభాతవార్త :** అపదలో ఉన్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కన్గల్ గ్రామానికి చెందిన మాధవరెడ్డిగారి మహిపాల్‌రెడ్డి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదారాబాద్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని మెరుగైన చికిత్స కోసం మెరుగైన చికిత్స కోసం కుటుంబీకులకు రూ.2 లక్షల 10 వేల ఎల్‌ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు స్వామి, కొండల్‌రెడ్డి, నర్సింలు, తిరుపతి, నిరంజన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, రవీందర్, నరసింహులు, కృష్ణ, స్వామి, రాములు, బాలమల్లు పాల్గొన్నారు



పాఠశాలలో వంటలను పరిశీలిస్తున్న ఎంపిడివో సత్తయ్య

## కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంపిడివో

**కంగ్టి, జూన్ 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్‌కాలేజీలను ఎంపీడీఓ ముత్తయ్య సందర్శించారు. ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీలో 485 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వర్షం కురిస్తే నడవడానికి ఇబ్బందిగా ఉందని అలాగే రాత్రిపూట చీకటి ఉండటం వల్ల మూడులైట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని గుర్తించడం జరిగింది. అలాగే కస్తూర్బా గాంధీ పాఠశాలలో 270 మంది బాలికలు ఉన్నారని అందరికి సరిపోను టాయిలెట్స్ లేనందున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీడీఓ పాటు ఎంపీఓ వినోద్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన జాతర ఉత్సవాలు

**హత్నూర, జూన్ 21, ప్రభాతవార్త:** హత్నూర గ్రామంలోని సుందరమ్మ తల్లి జాతర ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో గురువారం బోనాలను సమర్పించారు. రెండవరోజు శుక్రవారం బండ్ల ఊరేంగిపు నిర్వహించారు. శనివారం పాచి బండ్ల ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం జరిగిన కార్యాక్రంలో హత్నూర గ్రామంతో పాటు చుట్టుపక్కగ గ్రామాల ప్రజలు హాజరయ్యారు. కార్యాక్రమాలకు మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్చి అవుల రాజిరెడ్డి, మెదక్ డిసిసి అధ్యక్షులు అంజనేయులుగౌడ్, స్థానిక మాజీ సర్పంచ్‌లు వీరస్వామీగౌడ్, కిష్టయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కృష్ణ నాయకులు దానంపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలలో పాల్గొన్న నాయకులు

## వ్యక్తి అనుమానాస్పద మృతి

**పాపన్నపేట, జూన్ 21, ప్రభాతవార్త:** చికిత్స పొందుతూ అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సంగన్న కథనం ప్రకారం...టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఉప్పరి మల్లయ్య(67) మేస్త్రీగా పనిచేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. ఈ నెల 19న సాయంత్రం బటయకు వెళుతున్నా అని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. రాత్రికి ఎంతకూ మల్లయ్య ఇంటికి తిరిగిరాలేదు. 20వ తేదీ ఉదయం మిన్పూర్ గ్రామ శివారులో కల్వర్టు వద్ద మల్లయ్య పడి ఉన్నాడని అటుగా వెళ్లిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారన్నారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకుని మల్లయ్యను చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రలో మల్లయ్య చికిత్స అందుకుంటూ గురువారం మృతి చెందాడన్నారు. కుటుంబీకులు మల్లయ్య మృతిపై ఆరా తీయగా టేక్మాల్ మండలం సంగ్యా తండాకు చెందిన ఓ వ్యక్తితో 19న సాయంత్రం వెంకటాపూర్ డంపింగ్ యార్డు వద్ద మద్యం తాగినట్లు తెలుసుకున్నారని చెప్పారు. మద్యం తాగి పాపన్నపేటకు వచ్చి మరోసారి తాగినట్లు తెలిసిందన్నారు. మల్లయ్య మృతిపై అనుమానం ఉన్నట్లు మృతుడి భార్య వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంగన్న వివరించారు.